అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



బూత్ ఇన్‌చార్జిలతో సమావేశమైన కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని బూత్ ఇన్‌చార్జిలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరు జాబితా ఆధారంగా ప్రతి ఓటరును కలిసి బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ప్రభాకర్, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి



కూకట్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన ఓటర్ నమోదు, ఓటు సవరణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సురభి రమేష్‌రావు అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఫారం 6 నింపి ఓటరు నమోదుగా చేసుకోవాలని, ఓటరు కార్డు, మార్పు చేర్పులు ఉంటే ఫారం 8ను ఓటరు కార్డులో సవరణ చేసుకోవాలన్నారు. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కు రాజ్యాంగపరంగా సంక్రమించిందని ఓటును అమ్ముకుని ప్రజాసామ్యాన్ని అపహాస్యం చేయవద్దన్నారు. దేశ ప్రగతి యువతపైనే ఆధారపడి ఉందన్నారు. సమర్ధత కలిగిన నాయకులను ఎన్నుకోవడంలో ఓటు ఒక్కటే వజ్రాయుధమని, ప్రజాసామ్య పరిరక్షణలో మనందరం భాగస్వాములై ఓటు హక్కును వినియోగించుకొని నీతిమంతమైన పాలకులను ఎన్నుకోవాలని కోరారు.

బీఆర్‌ఎస్ విజయానికి సమష్టిగా కృషి చేయాలి



చక్రధారి నగర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమైన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: త్వరలో జరగనున్న ఎన్నికల్లో మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన చక్రధారి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, బీఆర్‌ఎస్‌పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మూడోసారి గెలపించుకునేందుకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చక్రధారి నగర్‌లో దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కోసం ఇప్పటి వరకు మీరందరు ఎంతో కష్టపడ్డారని ఇకపై కూడా సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే గాంధీ తోడ్పాటుతో ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో 100 కోట్లకు పైగా నిధులతో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, వరద కాలువలు, కమ్యూనిటి హాల్స్ తదితర మౌలిక వసతులు కల్పించామన్నారు. సమష్టిగా పనిచేసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు రాజేష్ చంద్ర, కాశీనాద్ యాదవ్, శివరాజు గౌడ్, ప్రసాద్‌రావు, బాలరాజు, వెంకటేశ్వరరావు, మురళి, శ్రీనివాసరావు, శ్రీకాంత్, సాయిగౌడ్, అజ్జాస్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ సమస్యలు పరిష్కరిస్తా

కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



వాకర్లతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తదితరులు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్‌లోని కిందికుంట పార్కు వాకర్ల సమస్యలను పరిష్కరిస్తానని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన పార్కులో వాకర్లతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిందికుంట పార్కులో వాకర్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను నేరుగా పరిశీలించామన్నారు. వాకింగ్ ట్రాక్‌కు గుంతలు పడి వాకింగ్ చేసేందుకు ఇబ్బందిగా మారిందన్నారు. ట్రాక్‌పై ఏర్పడిన గుంతలను పూడ్చివేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారం



హాత్ జోడో.. బూత్ జోడో పాదయాత్రలో పాల్గొన్న సత్యం శ్రీరంగం తదితరులు

బాలానగర్: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలపై కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. శనివారం బాలానగర్ డివిజన్ పరిధిలోని దాసరి బస్తీ, గౌడ బస్తీల్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్ జోడో బూత్ జోడో పాదయాత్రలో ఆయన ఐవైసీ జనరల్ సెక్రటరి సురభి, జాయింట్ సెక్రటరి చరిత, ఖలీద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తుక్కుగూడ విజయభేరి బహిరంగ సభ వేదికగా సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గ్యారంటీలను అమలు చేయటం జరుగుతుందని, ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బండారి నవీన్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సునీల్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి హరీష్, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, కృష్ణరాజ్‌పుత్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరి అజయ్‌కుమార్, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ జనరల్ సెక్రటరి జహంగీర్, బాలానగర్‌యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్, కిరణ్‌గౌడ్, పల్లపు వేణు తదితరులు పాల్గొన్నారు.

డెంటల్ ఆసుపత్రి ప్రారంభం..



డెంటల్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీ టెంపుల్ బస్‌స్టాప్ వద్ద డాక్టర్ రేష్మి, చెన్న అంజలి సారథ్యంలో ఏర్పాటు చేసిన ఏఆర్‌సీ డెంటల్ ఆసుపత్రిని శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ హాస్పిటల్‌ను ప్రారంభించామన్నారు. దంతాలకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు, రూట్ కెనాల్, ఎత్తు వంకర పళ్లను సరిచేయటం, ఇంప్లాంట్స్, నోటి కేన్సర్ తదితర చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో నొప్పి లేకుండా అన్ని రకాల సమస్యలకు చికిత్స అందిస్తామన్నారు.

కూకట్‌పల్లి బరిలో హరివర్ధన్‌రెడ్డి..?

- మేడ్చల్ కాంగ్రెస్ నుంచి టికెట్ రాకపోవడంతో..
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పనిచేసిన అనుభవం
- రెండవ లిస్ట్‌లో పేరు చేర్చినట్లు సమా చారం
- పోటీ చేసేదీ.. లేనిది.. పండగ తర్వాతే..



సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి

మేడ్చల్: మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ రాకపోవడంతో అలకబూనిన సీనియర్ నాయకుడు పార్టీ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిని బుజ్జగించే పనిలో అధిష్టానం పడింది. ఏళ్లుగా మేడ్చల్ నియోజకవర్గంలో రాజకీయం చేస్తున్న హరివర్ధన్‌ను దూరం చేసుకుంటే పార్టీ అభ్యర్థి గెలుపు ఓటములపై ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు జిల్లాలోని కూకట్‌పల్లి నియోజకవర్గం టికెట్ కేటాయించి, అక్కడి నుంచి బరిలోకి దించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. హరివర్ధన్‌రెడ్డి నియోజకవర్గంలో మాత్రమే కాకుండా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రాజకీయం చేసిన నాయకుడు. గతంలో మేడ్చల్, పరిగి నియోజకవర్గాల నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఉమ్మడి జిల్లాలో క్రియాశీలక నాయకుడిగా ఉన్నారు. నగరంలోని హబ్సిగూడ నుంచి కాంగ్రెస్ తరఫున కార్పొరేటర్‌గా ఎన్నికై ఐదేళ్ల పాటు పనిచేశారు. మేడ్చల్ టికెట్ ఆశించిన హరివర్ధన్‌రెడ్డి తాను గెలుపు గుర్రమైనా బీసీ నినాదంతో టికెట్ రాలేదని ఆయన వాదన. దీంతో తనకు టికెట్ ఎందుకు ఇవ్వలేదని, సర్వే రిపోర్టులను బయటపెట్టాలని బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నారు.

కూకట్‌పల్లి నుంచి బరిలోకి..

అసమ్మతితో రగులుతున్న హరివర్ధన్‌రెడ్డికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఆయన్ను జిల్లాలోని కూకట్‌పల్లి నుంచి బరిలోకి దించాలని రెండవ లిస్ట్‌లో పేరు చేర్చినట్లు సమాచారం. హరివర్ధన్‌రెడ్డి నివాసముండే బోయిన్‌పల్లి ప్రాంతం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో ఉండటం, ఆయనకు గతంలో నగరంలో పనిచేసిన అనుభవం ఉండటం, కూకట్‌పల్లి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న నాయకుల మధ్య పెద్దగా పోటీ లేకపోవడంతో ఆయనను అక్కడి నుంచి రంగంలోకి దించాలని రేవంత్‌రెడ్డి దూతలు మల్లు రవి యత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు సెకండ్ లిస్ట్‌లో ఆయన పేరు ఖరారు చేసి జాబితాలో నమోదైందని హరివర్ధన్‌రెడ్డి అనుచరులు జాబితాను చూపిస్తున్నారు. హరివర్ధన్‌రెడ్డి మాత్రం తాను పోటీ చేసేది.. లేనిదీ.. దసరా పండగ తర్వాత ప్రకటిస్తానని చెబుతున్నారు.

నేడు పీజేఆర్‌నగర్ చౌరస్తాలో బతుకమ్మ వేడుకలు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ చౌరస్తాలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాజరుకానున్నట్లు తెలిపారు. వేడుకల్లో బీఆర్‌ఎస్ మహిళా నేతలు, కార్యకర్తలు, అనుబంధ, బస్తీ కమిటి సభ్యులు, పార్టీ శ్రేణులు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

స్కాన్ చెయ్యి మారాజా..!



మూసాపేట: పండుగ వచ్చింది అంటే..గంగిరెద్దులు ఇంటి ముందుకు వచ్చి ఆడుతుంటాయి. అయితే ప్రజలు ఎక్కువగా ఆన్‌లైన్ పేమెంట్ ఉపయోగిస్తుండటంతో గంగిరెద్దులు ఆడించే వ్యక్తి గంగిరెద్దు తలపై ఆన్‌లైన్ పేమెంట్ చేసే క్యూ ఆర్ కోడ్‌ను ఉంచారు. చూసిన వారు సరదాగా ఆన్‌లైన్ గంగిరెద్దు అంటూ కామెంట్ చేస్తున్నారు.

ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

ఓల్డ్ బోయిన్‌పల్లి/కూకట్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి అలయాలతో పాటు మండపాల్లో అమ్మవారు వివిధ అలంకరణలతో భక్తలకు దర్శనం ఇస్తున్నారు. దుబాయి గేట్‌లోని వైష్ణవి మాతా అలయం, వల్లబ్‌నగర్‌లోని కాళికామాత అలయం, శాంతినికేతన్ కాలనీ మండపంలో ఏర్పాటు చేసిన దుర్గమాతను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కౌన్సిలర్ ముద్దం నర్సింహయాదవ్, మాజీ కౌన్సిలర్ మక్కాల నర్సింగ్‌రావు, మాజీ మార్కెట్ కమీటి చైర్మన్ నరేందర్‌గౌడ్ దర్శించుకున్నారు. అనంతరం మండపం నిర్వాహకులు వారికి శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వర్మ, అశోక్, యశ్వంత్, లోకేష్, శ్రీనివాస్‌యాదవ్, నాయకులు మేకల హరినాథ్, బుర్రి యాదగిరి, ఖదీర్, మల్లేష్ యాదవ్, వేణుగోపాల్‌రెడ్డి, ఉద్యమకారుడు వాసు యాదవ్, ఉదయరాణి, సరోజ, పిట్ల రాజు, కనక దాస్, బలరాజు, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

హస్మత్‌పేట చౌరస్తాలో....

హస్మత్‌పేట చౌరస్తాలో టీపీసీసీ కార్యదర్శి దండు గుల యాదగిరి ఏర్పాటు చేసిన మండపంలో దుర్గ మాతను కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ దర్శించుకుని పూజలు చేశారు.



హస్మత్‌పేట చౌరస్తాలో...



లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు



శాంతినికేతన్ కాలనీలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు



విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న గార్లపాటి సత్యనారాయణ



కబీర్‌నగర్‌లో..



భరత్‌నగర్ యువసేన గ్రౌండ్‌లో..



దుబాయిగేట్‌లో..



ఆల్విన్‌కాలనీలో..



వివేకానందనగర్‌లోని శ్రీ శివదుర్గ ఎస్టేట్ ఆధ్వర్యంలో..



న్యూ రామారావు నగర్‌లో..

బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన





ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని హస్మత్‌పేట బోయిన్ చెరువులో ఏర్పాటు చేసిన బతుకమ్మ కొనేరును స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. శనివారం ఆయన అల్వాల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, పోలీసులు, జీహెచ్‌ఎంసీ అదికారులు, నాయకులతో కలసి సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. బతుకమ్మల నిమజ్జనానికి అవసరమైన లైటింగ్, ఇతరత్రా ఏర్పాట్లపై ఆధికారులతో చర్చించారు. అనంతరం కోనేరులో మంచినీటి నీటిని నింపి అందుబాటులో ఉంచేలా తగిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ పండగకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మహిళలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఇర్ఫాన్, సయ్యద్ ఏజాజ్, చందు యాదవ్, ఐలేష్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మట్టి శ్రీను, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్, కొండాపూర్ డివిజన్ల పరిధిలోని పలు పోలింగ్ సేషన్లను శనివారం శేరిలింగంపల్లి రిటర్నింగ్ అధికారి, శ్రీనివాస్‌రెడ్డి, ఈఆర్‌ఓలు, ఎన్నికల సిబ్బంది పరిశీలించారు.

నేడు సద్దుల బతుకమ్మకు భారీ ఏర్పాట్లు



కంచనపల్లి నాగరాజు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి గ్రామంలో ఈ నెల 22న సద్దుల బతుకమ్మ, 24న దసరా వేడుకల నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేయనున్నట్లు ఉత్సవాల కో–ఆర్డినేటర్ కంచనపల్లి నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. కూకట్‌పల్లి గ్రామంలో ఏటా బతుకమ్మ, దసరా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఈ నెల 21న అలిగిన బతుకమ్మ వేడుకలు నిర్వహించరని, 22న సద్దుల బతుకమ్మతో వేడుకలు ఘనంగా ముగుస్తాయని తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో 24న కూకట్‌పల్లి రామాలయం వద్ద దసరా వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జమ్మిపూజతో పాటు రావణాసుర దహన కార్యక్రమ నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హెచ్‌సీయూలో శ్రమదానం

రాయదుర్గం: వీకెండ్స్‌లో విద్యార్థులంతా కలిసి శ్రమదానం, క్లీనప్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. హెచ్‌సీయూలో ఎన్‌ఎస్‌ఎస్, హెచ్‌సీయూ సెల్ ఆధ్వర్యంలో హర్టికల్చర్, శానిటేషన్ విభాగాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు శనివారం ఉదయం పలుగుపార చేతపట్టడమే కాకుండా భారీచెట్ల కొమ్మలను సైతం తొలగించి వాటిని డంపింగ్ యార్డుకు తరలించారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని దేవిస్థాన హోమ్స్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు, చిన్నారులు దాండియా, డ్యాన్సులు, పాటలతో సందడి చేశారు.



దేవిస్థాన హోమ్స్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు,చిన్నారులు









కల్వరి టెంపుల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేయించుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ చివరి బస్‌స్టాప్‌లో కల్వరి టెంపుల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సందర్శించిన ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటే ష్ గౌడ్ మాట్లాడుతూ ఉచితంగా బీపీ, షుగర్, జనరల్ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు రాజేషచంద్ర, కాశీనాద్ యాదవ్, శివరాజ్ గౌడ్, రాంచందర్, పోశెట్టి గౌడ్, వాసుదేవరావు, మోజెస్, సాయిగౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.